సంపుటి: 1 | సంచిక: 155 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in మంగళవారం, 03 జనవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# వనరులు ఉన్నా.. ఉపయోగించుకోలేని దుస్థితి



మేకిన్ ఇండియా పేరుతో ప్రజలను వంచిస్తున్నారు: కేసీఆర్

నేటికీ దుగుమతుల మీద ఆధారపడుతున్నాం

బీఆర్ఎస్ అంటే ఒక రాష్ట్రం కోసమో కాదు..

బీఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా

దేశానికి మార్గనిర్దేశనం చేసే అడుగు వేశాం

ఏపీకి చెందిన నేతలు బీఆర్ఎస్‌లో చేరిక

కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

**హైదరాబాద్ జనవరి2 (యదార్థవాది)** దేశాన్ని ఓ లక్ష్యంవైపు తీసుకుని వెళ్లడమే బీఆర్ఎస్ లక్ష్యమని తెలంగాణ సిఎం, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కెసిఆర్ ప్రకటించారు. ఆషామాషీగా జాతీయ పార్టీని ప్రాంభించలేదన్నారు. దేశానికి ఓ నిర్దుష్టం లక్ష్యం ఉండాలని, అందుకు ముందుకు సాగాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ అంటే తమషా కోసమో, చక్కిలిగింతల కోసమో, దేశంలో ఒక మూల కోసమో, ఒక రాష్ట్రం కోసమో కాదు. బీఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా అని ప్రకటించారు. కచ్చితంగా లక్ష్య కి.మీ. ప్రయాణమైన తొలి అడుగుతోనే ప్రారంభమవుతుంది. లక్ష్య శుద్ధి, సంకల్ప శుద్ధి ఉంటే.. సాధించలేనిదంటూ ఏమీ ఉండదని ప్రకటించారు. ప్రపంచంలో మానవజీవితంలో అనేక పర్యాయాలు ఆ విషయాలు రుజువయ్యాయి అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఏపీకి చెందిన మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. అందరికి స్వాగతం చెప్పడంతో పాటు చాలా పెద్ద బాధ్యత పెట్టబోతున్నాను. దేశంలో ఒక మార్పు కోసం బీఆర్ఎస్ పార్టీ పుట్టిందని కేసీఆర్ ప్రకటించారు. దేశంలో గుణాత్మక మార్పు రావాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ ఒక మహోన్నత యజ్ఞం మొదలు పెట్టిందని తెలిపారు. ఎందుకు బీఆర్ఎస్ అనేదానిపై త్వరలో ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. దేశానికి ఒక సామూహిక లక్ష్యం ఉండాలని, దాని కోసం మిగతా 2లో..

# నోట్ల రద్దు కరెక్టే

## 58 పిటిషన్లను కొట్టివేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ,జనవరి2 (యదార్థవాది)** మోడీ ప్రభుత్వం 206 నవంబర్8న తీసుకున్న పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించింది. నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జస్టిస్ ఎస్ ఏ నజీర్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. డీమానిటైజేషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారం కేంద్రానికి ఉందని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ మధ్య సంప్రదింపుల తర్వాతే నోట్ల రద్దు నిర్ణయం తీసుకుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన 58 పిటిషన్లను ధర్మాసనం ఈ సందర్భంగా కొట్టి వేసింది. రాజ్యాంగ ధర్మాసనంలోని నలుగురు సభ్యులు పెద్దనోట్ల రద్దును సమర్థించారు. పెద్దనోట్ల రద్దు చేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ చట్టబద్ధమైనదేనని సుప్రీం కోర్టు అభిప్రాయపడిరది. ఈ నోటిఫికేషన్ విడుదల చేసే ముందు తగిన చర్యలు మిగతా 2లో..

# రేవంత్ హౌజ్ అరెస్టు

## కాంగ్రెస్ ధర్నాను భగ్నం చేసిన పోలీసులు

**హైదరాబాద్ జనవరి 2 (యదార్థవాది)** సర్పంచ్‌లకు మద్దతుగగా తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనలను పోలీసులు భగ్నం చేశారు. ధర్నాలు చేయకుండా నేతలను అడ్డుకున్నారు. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో నేతలను అదుపులోకి తీసుకున్నారు. దీంతో కొతం ఉద్రిక్తత ఏర్పడిరది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. రేవంత్ హౌజ్ అరెస్టు అనంతరం పోలీసులు ఆయనను మిగతా 2లో..



# హరిరామ జోగయ్యకు పవన్ ఫోన్



- దీక్ష విరమించాలని సూచన
- పవన్ సూచనతో వెనక్కి తగ్గిన జోగయ్య



**అమరావతి,జనవరి2 (యదార్థవాది)** కాపుల రిజర్వేషన్ సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న మాజీ మంత్రి హరిరామ జోగయ్య తన దీక్షను సోమవారం సాయంత్రం విరమించారు. ఆదివారం రాత్రి మాజీ మంత్రి హరిరామ జోగయ్య దీక్షను భగం చేసి ఆసుపత్రికి తరలించారు. పాలకొల్లులో హౌస్ అరెస్ట్ చేసినందుకు నిరసనగా ఆయన ఎటువంటి ట్రీట్మెంట్ తీసుకోకుండా దీక్ష ప్రారంభించారు. రాత్రి 10 గంటలకు మిగతా 2లో..

# సిట్‌కు మరోమారు చుక్కెదురు

## సిట్ మెమోను కొట్టి వేసిన హైకోర్టు



**హైదరాబాద్,జనవరి2 (యదార్థవాది)** తెలంగాణ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే నిందితులుగా ఉన్నవారు కాకుండా మరో ముగ్గురిని కూడా కేసులో నిందితులుగా చేర్చాలంటూ సిట్ దాఖలు చేసిన మెమోకు తెలంగాణ హైకోర్టులోచుక్కెదురయింది. కేసులో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, జగ్గుస్వామి, తుషార్, శ్రీనివాస్‌ను కూడా నిందితులుగా చేర్చాలంటూ గత నెలలో తెలంగాణ మిగతా 2లో..



# నా ఫోన్‌ను ప్రభుత్వం హ్యాక్ చేస్తోంది

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,జనవరి2 (యదార్థవాది)** ప్రభుత్వంపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన ఐ ఫోన్‌ను ప్రభుత్వం హ్యాక్ చేస్తోందంటూ ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ అవుతోందంటూ మిగతా 2లో..

# ఏపీలో బీఆర్ఎస్ విస్తరణ కోసం పనిచేస్తా

## మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు



**అమరావతి జనవరి2 (యదార్థవాది)** ఎపిలో బీఆర్ఎస్ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తామని ఏపి మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు స్పష్టం చేశారు. ఎపి ప్రస్తుతం కుక్కలు చింపిన విస్తరిలా తయారయ్యిందని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరి తన చివరి శ్వాస వరకు కేసీఆర్‌తోనే ఉంటానని కిశోర్ బాబు స్పష్టం చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్ఎస్ అధికారి పార్థసారధితో కలిసి రావెల సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోందని, కేసీఆర్ చేస్తున్న కార్యక్రమాలు తనను ఆకర్షించాయ న్నారు. ఎపీ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా తయారైందన్న రావెల.. టీడీపీ, వైసీపీ మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుందని విమర్శించారు. చరిత్రలో మూడు రాజధానుల నిర్మాణం ఎక్కడా లేదని, ఏపీలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అద్భుతమైన రాజధాని, సెక్రటేరియట్ నిర్మిస్తామన్నారు. తోట చంద్రశేఖర్ తాను మంచి స్నేహితులమన్న రావెల.. గతంలో ఇద్దరం ఒకే పార్టీలో కలిసి పని చేశామని, మిగతా 2లో..



# పబ్లిసిటీ కోసం ప్రజలు బలి

- డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరణలో ఇంత విషాదమా
- జగన్ ముఖ్యమంత్రి కావడం తమ అదృష్టం
- తొక్కిసలాట ఘటనలపై పవన్ నోరుమెదపరేం
- సిఎం జగన్‌తో భేటీ అయిన రోజా..
- ఎపిలో బిఆర్ఎస్ ప్రభావం నిల్ అని వ్యాఖ్య

**విజయవాడ,జనవరి2 (యదార్థవాది) :** చంద్రబాబు తన ప్రచారానికి జనాలను బలి తీసుకుంటున్నారని మంత్రి రోజా మండిపడ్డారు.' ఈయన చంద్రబాబు నాయుడా.. శవాల నాయుడా..?' అంటూ చంద్రబాబును ఉద్దేశించి విమర్శలు చేశారు రోజా. సోమవారం తాడేపల్లిలో భర్త సెల్వమణితో కలసి సిఎం జగన్‌ను కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరవాత మీడియా సమావేశంలో రోజా మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులపై మండిపడ్డారు. రాష్టానికి జగన్ ముఖ్యమంత్రి కావడం తమ అదృష్టం అని ప్రజలు అనుకుంటున్నారని పేర్కొన్నారు. 2022లో చంద్రబాబు పనికిమాలిన పాత్ర పోషించాడని విమర్శించారు. 'చంద్రబాబు ఐరన్ లెగ్..వాళ్ళ కొడుకు కూడా ఐరన్ లెగ్ అయ్యారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వైఖరి ఇప్పటికైనా తీరు మార్చుకోవాలి. ప్రజల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా ఉపేక్షించం. జనం రాక చీరలు, కానుకలు ఇస్తారని పిలిచి చంద్రబాబు జనాన్ని చంపుతున్నారు. ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతాం. పనికిమాలిన వాటికి చెప్పులు చూపించే పవన్ కళ్యాణ్ మహిళలు ప్రాణాలు పోతే పట్టదా..? పవన్ కళ్యాణ్ ప్యాకేజికి తప్ప పాలిటిక్స్ కి పనికి రాడా..? ఇదేం ఖర్మ రా..బాబు అని ప్రజలు అనుకుంటున్నారని రోజా పలు విమర్శలు గుప్పించారు. జగన్‌ను మిగతా 2లో..

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్**



**మల్కాజిగిరి, జనవరి 2 (యదార్థవాది) :** డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేశానని మల్కాజిగిరి కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ చెప్పారు. సోమవారం ఆయన ఆర్ కె నగర్ లో రూ 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ పనులను శంకు స్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. మిగిలిన వీధులలో కూడ రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శివానంద్, ఫణి, రోహిత్, సుధాకర్, కరుణాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక భవనానికి స్థలం కేటాయించాలి

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**



**వేములవాడ, జనవరి 02 (యదార్థవాది) :** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో సోమవారం ఎఐటియుసి జిల్లా ప్రధానకార్య దర్శి కడారిరాములు అధ్వర్యంలోవేములవాడ పట్టణంలో ఎఐటియుసి కార్మిక భవనానికి ఆరు గుంటల స్థలాన్ని కేటాయించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం పక్షాన వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రం ఇచ్చిన వారిలో భవన నిర్మాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, జిల్లా సహాయ కార్యదర్శి దేవరాజు,రూరల్ మండల కార్యదర్శి శీలం నర్సయ్య,కోరెపు దుర్గయ్య,తదితర ఐఐటియుసి కార్మికులు ఉన్నారు.

## గార్లలో కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



**గార్ల, జనవరి 2 (యదార్థవాది)** గ్రామ పంచాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్క దారి పట్టించిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకత్వం హైద్రాబాద్ లో మహాధర్నాకు పిలుపునిచ్చిన నేపధ్యంలో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండ ఉండేందుకు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసినట్లు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, మండల నాయకులు గోసు నగేష్, పోలంపల్లి భిక్షపతి, కోటేష్, ఎర్ర శ్రీనివాస్ చారి, గుడి నవీన్ తదితరులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## బృందావన్ గార్డెన్ లో.. విష్ణు సహస్రనామ పారాయణం



**మల్కాజిగిరి, జనవరి 2 (యదార్థవాది) :** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని సోమవారం బృందావన్ గార్డెన్‌లోవిష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం జరిగింది. మల్కాజిగిరి విష్ణు సహస్రనామ కమిటీ ఆధ్వర్యంలో 1008 మంది ఆస్తికులు 130 మంది రిత్విక్ కుల తో 11సార్లు విష్ణుసహస్రనామ పారాయణకార్యక్రమం నిర్వహించారు. దర్శనం శర్మ సంధానకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, లలితా పీఠం పీఠాధిపతి బ్రహ్మానంద సరస్వతి స్వామి తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, వేద భవన్ నిర్వాహకులు శ్రీరామ్ ఘనాపాటి, కుప్ప శ్రీనివాస శాస్త్రీ లు పూజా కార్యక్రమాలు, వేద పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదులు



**మెదక్, జనవరి 2 (యదార్థ వాది) :** పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.పి.రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వివిధ గ్రామాల నుండి పలు సమస్యలపై ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన బండ అంజయ్య తాము ఇద్దరం అన్నదమ్ములమని తమకు పెద్దల ద్వారా వచ్చిన ఆస్థిని మా తమ్ముడు తనకు తెలియకుండా మేము పంచుకున్న ఆస్తులను పట్టా మార్పిడి చేసుకుని నన్ను నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఇట్టి విషయమై కోర్టుకు వెళితే నా పై కక్ష కట్టి దాడికి పాల్పడుతున్నారని కావున తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని వెల్దుర్తి ఎస్.ఐకి సూచనలు చేయటం జరిగింది.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న సర్కార్



**గార్ల, జనవరి 2 (యదార్థవాది) :** సర్పంచుల నిధుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హౌజ్ అరెస్టుల పేరుతో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం ఈ ప్రభుత్వానికి సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. సర్పంచుల నిధుల సమస్యలపై రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్న పిసిసి అధ్యక్షులు హౌస్ రెస్ట్ ను ఖండిస్తూ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్ కూడలిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రశ్నించిన నాయకులు, కార్యకర్తల అక్రమ కేసులను బనాయించి హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థ ను కూనీ చేయడమే అని ఆయన మండిపడ్డారు.ప్రజా ఉద్యమాలను అణచి వేయడానికి ప్రభుత్వం ఇలాగే నిర్బంధం కొనసాగిస్తే కేసీఆర్ కు ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ముల్కనూర్ ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్ సీతంపేట ఎంపీటీసీ గుండె బోయిన నాగమణి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శంషాద్ బేగం వినోద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీకొండ రాము బిక్షం నాగయ్య అస్మత్ బీమా ఎద్దు రవి తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వైకుంఠ ఏకాదశి



**హబ్సిగూడ, డిసెంబర్ 2 (యదార్థవాది)** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని హబ్సిగూడ కాకతీయ నగర్‌లోని శ్రీ మహంకాళి రామాలయంలో ఉదయం ఐదు గంటలకు ఉత్తర ద్వారా పూజా కార్యక్రమం ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమై సాయంత్రం వరకు భక్తులతో కిటకిటలాడింది. సోమవారం పూజా కార్యక్రమాలను ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ విజయ సారథి చార్యులు, అయినవోలు మల్లికార్జున శాస్త్రిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరుణ్ మహా భక్తుడు కాకతీయ నగరం వాస్తవాలను పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి కాలనీ పెద్దలు సిహెచ్ లక్ష్మీనారాయణ, యాదగిరి, పూర్ణచందర్, నారి ప్రతాపరెడ్డి, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రమేష్, దేవరకొండ సతీష్, మధు, స్వామి, గుడిసెల మల్లేష్, కవితా శాస్త్రి, ఆలయ అర్చకులు అయినవోలు మల్లికార్జున శాస్త్రి, దేవాలయ క్లర్క్ శ్రీనివాస్ చారి పాల్గొని వైకుంఠ ఏకాదశి విజయవంతం చేశారు. ఉదయం ఐదు గంటలకు ప్రారంభమైన ఈ ఉత్తర ద్వార దర్శనంలో కాకతీయ నగర్ కాలనీవాసులు మహిళ భక్తులు మంగళ హారతులతో గుడి చుట్టూ ప్రదక్షిణ గావించి ఉత్తర ద్వారం దగ్గర పూజలు చేసి దేవుని దర్శనం చేసుకున్నారు.కాకతీయ నగర్ కాలనీ మహిళా భక్తులు వారి రెడ్డి మంజుల, ఉమాదేవి, రమాదేవి, డాక్టర్ శ్రీదేవి, కవితా శాస్త్రి తదితరులు మంగళాతులతో పూజలు నిర్వహించారు.

# సిఐటియు మహాసభలకు విశాఖ ప్రతినిధులు




**విశాఖపట్నం, జనవరి 2 (యదార్థవాది) :** భీమవరంలో రాష్ట్ర 16వ మహాసభలు ఈనెల 2,3,4 తేదీల్లో జరగనున్నాయి. ఈ మహాసభలకు విశాఖపట్నం నుంచి 55 మంది ప్రసిద్దులు ప్రతినిధులు మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వెళ్లారు.మూడేళ్లకు ఒకసారి జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభలలో మూడేళ్ల కాలంలో జరిగిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ ఉద్యమం తో పాటు అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు స్కీం వర్కర్స్ నిర్వహించిన పోరాటాలపై సమీక్ష చేసుకొని భవిష్యత్తు ఉద్యమాలకు తుది రూపం ఇవ్వబోతోంది. విశాఖ కార్మిక వర్గంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఏ రకంగా ప్రభావితం అవుతున్నాయో మహాసభ చర్చించబోతుంది. స్టీల్ ప్లాంట్ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంగా మలిచేందుకు ఈ మహాసభల్లో ప్రధాన తీర్మానం ఉంటుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే కుమార్ తెలిపారు. ఈ మహాసభలకు వెల్లిన వారిలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు,ప్రధాన కార్యదర్శి కే యం.శ్రీనివాస్ ఎస్.వి.కుమార్ జిల్లా ఆఫీస్ బ్యారేజ్ వివిధ ప్రభుత్వ రంగ పరిశ్రమల యూనియన్ నేతలు హాజరైనారు.

# అల్వాల్ లో ఘనంగా వైకుంఠ ఏకాదశి

**ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు**



**అల్వాల్, జనవరి 2 (యదార్థవాది)** అల్వాల్ సర్కిల్ పరిధిలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయాలు భక్తుల రాక పోకలతో కిటకిట లాడాయి. ఉత్తర ద్వారం స్వామివారి దర్శనమునకు భక్తులు పోటెత్తారు. ఉదయం నాలుగు గంటలకే ఉత్తర ద్వారం నుండి ప్రముఖులు, భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు.భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా నిర్వాహకులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ వంశ పారం పర్య చైర్మన్ రాజా గోపాల్ సైనేచర్. అల్వాల్ సర్కిల్ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, రాజ్ జితేంద్ర నాథ్, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, మున్సిపల్ అధికారులు చిన్నారెడ్డి, బాలకృష్ణ, జలమండలిఅధికారి సాంబయ్య, అల్వాల్ హాస్పిటల్ వైద్యాధికారి ప్రసన్న కుమారి, డి.ఈ.ఓ.విజయ కుమారి, అల్వాల్ పుర ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త శివరామకృష్ణ, మాజీ ధర్మకర్త వెంకటరామిరెడ్డి, సురేందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఆలయ సిబ్బంది నరసయ్య, రామ్, నరేష్, ఆలయ ప్రధాన ఆచార్యులు రఘు పంతులు, శ్రీనివాస పంతులు, వంశీ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్



**బోడుప్పల్, జనవరి 2 (యదార్థవాది) :** బోడుప్పల్ పిర్జాదిగూడ జంట నగర కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు మూడంచెల వ్యవస్థను పూర్తి స్థాయిలో నీరుగారుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వం ఆమోదం ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత కాంగ్రెస్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతంతో పాటు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ బి బ్లాక్ అధ్యక్షులు కుర్రి మహేష్ ,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు పంగ రాజు,ఘట్కేసర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగులపల్లి శ్రీనివాస్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి నవీన్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు పంగ మణిరాజ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఆసర్ల బీరప్ప, షేక్ మొయిన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అరెస్ట్ చేసి మేడిపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

# గల్ఫ్ ఏజెంట్ చిక్కెల స్వామి బాధితుల సమావేశం



**ఆర్మూర్, జనవరి 2 (యదార్థ వాది) :** గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని అనేక వందల మందిని వివిధ దేశాలకు విజిట్ వీసా పై పంపి మోసగించిన గల్ఫ్ ఏజెంట్ చిక్కెల స్వామి ద్వారా మోసపోయిన జిల్లా వాసులందరూ రేపు ఉదయం 10 గంటలకు నిజామాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర సమావేశం నిర్వహించుకొని అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ (CP) గారిని కలిసి స్వామి వసూలు చేసిన కోట్లాది రూపాయలు తిరిగి ఇప్పించా ల్సిందిగా కోరనున్నారు. స్వామి ఇటీవల 250 మందిని దుబాయ్‌కి ఇంకా వందలాది మందిని దుబాయ్‌కి ఇంకా వందలాది మందిని వివిధ దేశాలకు పంపి మోసగించిన విషయం తెలిసిందే , మోసపోయిన బాధితులంతా రేపు నిజామాబాద్‌కు రావాల్సిందిగా కోటపాటి నరసింహం నాయుడు అధ్యక్షుడు (ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక) ఒక ప్రకటన తో కోరారు. గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని అనేక వందల మందిని వివిధ దేశాలకు విజిట్ వీసా పై పంపి మోసగించిన గల్ఫ్ ఏజెంట్ చిక్కెల స్వామి ద్వారా మోసపోయిన జిల్లా వాసులందరూ రేపు ఉదయం 10 గంటలకు నిజామాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర సమావేశం నిర్వహించుకొని అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ (CP) గారిని కలిసి స్వామి వసూలు చేసిన కోట్లాది రూపాయలు తిరిగి ఇప్పించాల్సిందిగా కోరనున్నారు.స్వామి ఇటీవల 250 మందిని దుబాయ్ కి ఇంకా వందలాది మందిని దుబాయ్‌కి ఇంకా వందలాది మందిని వివిధ దేశాలకు పంపి మోసగించిన విషయం తెలిసిందే, మోసపోయిన బాధితులంతా రేపు నిజామాబాద్ కు రావాల్సిందిగా కోటపాటి నరసింహం నాయుడు అధ్యక్షుడు (ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక) ఒక ప్రకటన తో కోరారు.

## వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే మైనంపల్లి



**అల్వాల్, జనవరి 2 (యదార్థవాది) :** వైకుంఠ ఏకాదశీ పురస్కరించుకుని సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు తిరుమల తిరుపతి దేవస్థానం కు కుటుంబ సమేతంగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకుని కొద్ది సేపు స్వామి వారి సన్నిధిలో గడిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వేమలిలో పారిశుద్ధ్య పనులు



**గజపతినగరం, జనవరి 2 (యదార్థవాది) :** గజపతి నగరం మండలంలోని వేమలి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం గ్రామ సర్పంచ్ సుంకర సావిత్రి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు కాలువలోని పూడికలు తొలగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోరాడ మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ముందస్తు అరెస్ట్



**అమీన్ పూర్, జనవరి 2 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ కాంగ్రెస్ కమిటీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అమీనుపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసినవారిలో అమీన్ పూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ మున్నా, కాంగ్రెస్ నాయకుడు శశిధర్ రెడ్డి,వందనపురి కాలని కృష్ణ యాదవ్, సుల్తాన్ పూర్ ఎంపిటిసి దేవదానం, కిష్టారెడ్డి పేట్ దొంతి అశోక్, దొంతి పెంటేష్, బీరంగూడ కుమ్మరి మహేష్ ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, జనవరి 2 (యదార్థవాది)** ఉత్తర నియోజకవర్గం 48 వ వార్డు జై భారత్ నగర్ సచివాలయం పరిధిలో మన ప్రభుత్వం కార్యక్రమం నిధుల ద్వారా జై భారత్ నగర్ సచివాలయం ఏరియాలో 20లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు పలు అభివృద్ధి పనులకు, ఇందిరానగర్ రెండు మూడు ఏరియాలకు 20 లక్షల రూపాయలతో మెట్లు కాలువలు, వీధి రోడ్ల నిర్మాణం,జై భారత్ నగర్ వర్మ క్యాంపు ఎదుటగా వీధిలో శంకుస్థాపన కార్యక్రమం 48వ వార్డు ఇంచార్జ్ నీలి రవి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాఖల ఉత్తర నియోజకవర్గం చైర్మన్ కేకే రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జి. కవిత, అప్పారావు, భరణి కుమార్,ఏ ఈ అర్చన, కర్రీ రామిరెడ్డి శ్రీరామ్,హేమంత్, పి.అప్పారావు, కనక మహేష్ జాన్సన్, భరత్, అప్పారావు,దుర్గ భవాని జయంతి, వరలక్ష్మి,ప్రసాద్ భాస్కర్,రాజేష్, లోకేష్ నరేష్ సచివాలయం కన్వీనర్లు పోలింగ్ బూత్ ఇన్చార్జిలు, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## తుమ్మలపెంటలో.. ఇదేం కర్మ మన రాష్ట్రానికి



**కొలిమిగుండ్ల, జనవరి 2 (యదార్థవాది) :** కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట, గోరుమానుపల్లె గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి, అనే కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, టిడిపి గ్రామ నాయకులు తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, బాయ్ కాటి బ్రదర్స్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లారు. అనంతరం టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని వైసిపి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు అయినా గ్రామాలలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని వారు వైసీపీ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో మూలే హుస్సేన్ రెడ్డి, రెండు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.